# యేసు ఒక చెట్టుపై ఒక దొంగను కనుగొన్నాడు.

## పశ్చాత్తాపపడడానికి పిల్లలకు సహాయపడండి

పిల్లల వయసులు మరియు వారి అవసరాలకు తగిన కార్యక్రమాలను క్రింది వాటినుండి ఎన్నుకొండి.

లూకా 19:1–10 నుండి జక్కయ్య కథను ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ చదివి వినిపించాలి. ఇతరుల డబ్బును దోచుకొన్న ఒక వ్యక్తి యేసును కలుసుకొన్నప్పుడు ఎలా పశ్చాత్తాపపడ్డాడో ఈ కథ వివరిస్తుంది.

ఈ పాఠం చివరిపేజీలో ఉన్న పటానికి పిల్లలు రంగులు వేయవచ్చు లేదా దానిని చూస్తూ పటం గీయవచ్చు.

**అడగండి:** ప్రతి ప్రశ్న తర్వాత జవాబు ఇవ్వబడింది.

- జక్కయ్య చేసే ఉద్యోగ మేమిటి? (2వ వచనము) చూడండి. పన్ను వసూలుచేసేవారు సాధారణంగా ప్రజల నుండి డబ్బు ఎక్కువగా తీసుకొనేవారు. అందువల్ల బాగా ధనవంతులయ్యేవారు. అంటే వారు దొంగలన్న మాట.
- జక్కయ్య ఎందుకు చెట్టెక్కాడు? (3వ వచనము)
- ఒక దొంగలా ప్రజల ధనం దోచుకున్న జక్కయ్యను తాను క్షమించానని యేసు ఎలా చూపించాడు? (5వ వచనం చూడండి యేసు జక్కయ్యతో కలిసి భోజనం చేయడానికి అతని ఇంటికెళ్ళాడు)
- యేసు తనతో మాట్లాడినప్పుడు జక్కయ్య ఎలా అనుభూతి చెందాడు (6వ వచనం – సంతోషించాడు)
- యేసు తనను క్షమించాడని జక్కయ్య గ్రహించాడు. దానికి కృతజ్ఞతగా అతడేం చేశాడు? (8వ వచనం)
- యేసు ఎవరిని రక్షించడానికి వచ్చాడు? (10వ వచనం)

జక్కయ్య కథను **నాటికగా ప్రదర్శించండి.**

ఆరాధన సమయంలో పిల్లలు ఈ నాటికను పెద్దల ముందు ప్రదర్శించడానికి ఆరాధన నడిపించే నాయకునితో కలిసి ఏర్పాట్లు చేయండి. నాటిక తయారుచేయడంలో పిల్లలకు సహాయపడుతూ మీ సమయంలో కొంత పిల్లలతో వినియోగించండి. కథలోని అన్ని విషయాలు ప్రదర్శించనవసరంలేదు.

- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.

**కథకుడు :** కథను సంక్షిప్తంగా వివరించి, పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో మరియు ఏం అభినయించాలో జ్ఞాపకం చేయాలి.

**యేసు :**

**జక్కయ్య :** కొన్ని రాళ్ళు ఒక సంచిలో వేసుకొని డబ్బు సంచీని పట్టుకొన్నట్టుగా నటించాలి.

- చిన్న పిల్లలు జనసమూహంలా నటించాలి.

**కథకుడు :** కథలోని మొదటి భాగం చెప్పి (లూకా 19:1–6). "ప్రజలేమంటున్నారో వినండి!" అనాలి.



**ప్రజలు :** యేసు వస్తున్నాడు.

జక్కయ్యను చూడండి. అతడు చెట్టెక్కుతున్నాడు.

పన్ను వసూలుచేసేటప్పుడు అతడు నా నుండి బలవంతంగా చాలా డబ్బును తీసుకొన్నాడు.

అబ్బో ఆ పొట్టివాడు చాలా చెడ్డవాడు.

యేసు అతన్ని శిక్షిస్తాడనుకొంటా.

**జక్కయ్య :** చెట్టెక్కుతున్నట్టు నటిస్తూ ఒక కుర్చీ ఎక్కి నిలబడాలి.

**యేసు :** పైకి చూచి చెప్పను, "జక్కయ్యా, క్రిందికిరమ్ము, ఈ రోజు నీ ఇంటిలో భోజనము చేయుదును".

**కథకుడు :** కథలో రెండవ భాగం చెప్పి (7–10 వచనాలు) ఇలా అనండి "జక్కయ్య ఏమంటున్నాడో వినండి".

**జక్కయ్య :** కుర్చీ దిగివచ్చి "యేసు నా ఇంటికి వస్తున్నాడు ఆయన నన్ను క్షమించాడు. నాకు చాలా సంతోషం. నేను ప్రజల నుండి అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తాను" (సంచీలో నుండి డబ్బుతీసి ప్రజలకు ఇచ్చినట్టుగా నటించాలి) తర్వాత "నేను పేదలకు సహాయపడతాను. రండి! ఈ డబ్బు తీసుకొండి."

**యేసు :** నేను ఇటువంటి వ్యక్తులనే రక్షించడానికి వచ్చాను. జక్కయ్య ఆత్మీయంగా నశించిన స్థితిలో ఉన్నవాడు కాని ఇప్పుడు రక్షించబడ్డాడు.

**ప్రజలు :** ఇదిగో జక్కయ్య నా డబ్బు నాకు తిరిగి ఇచ్చేశాడు.

యేసు ఇలాంటి వ్యక్తిని ఎలా మార్చేశాడు?


నా పాపాలను కూడా క్షమించమని దేవున్ని కోరుతాను.

**కథకుడు :** నాటిక ప్రదర్శన ముగిసిందని ప్రకటించి పిల్లలకు కృతజ్ఞతలు చెప్పాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్ద వారిని అడగవచ్చు.

దేవుడు మన పాపాలను క్షమించినందుకు మనం కృతజ్ఞతను వ్యక్తం చేయగల విధానాలేమిటో చెప్పి కొన్ని ఉదాహరణలివ్వమని పిల్లల నడగండి (పిల్లలు ఉదాహరణలు చెప్పేలా చూడండి)

ఒక డబ్బు సంచీ **పటాన్ని గీయండి** దాన్ని చూస్తూ గీయమని చెప్పండి. ఆ పటాలను వారు ఆ తర్వాత వచ్చే ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి దేవుడు మన హృదయాలను ఎలా మారుస్తాడో, తద్వారా డబ్బుకన్నా ఆయనను ప్రేమించడమే ప్రధాన విషయం ఎలా అవుతుందో ఆ పటం వివరిస్తుందని చెప్పాలి.



**కంఠత వాక్యం :** యెషయా 1:18

**కవిత :** ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున ముగ్గురు పిల్లలు కీర్తన 51:1, 7 మరియు 13 వచనాలను కంఠతా చెప్పాలి.

**ప్రార్థన :** తండ్రి నీవు మమ్మును ఎంతగానో ప్రేమిస్తున్నందుకు వందనాలు. పాపులమైన మేము ఆత్మీయంగా నశించిన స్థితిలో ఉన్నప్పుడు మమ్మల్ని రక్షించడానికి వచ్చినందుకు వందనాలు. నీవు మమ్మల్ని క్షమించి ఆ పాపక్షమాపణ ద్వారా మాలో సంతోషాన్ని నింపావు. అందువల్ల మేమెల్లప్పుడు నీకు కృతజ్ఞులం. ఇతరులనుప్రేమించడం ద్వారా నీ యెడల మా ప్రేమను కనపర్చాలని ఆశిస్తున్నాం.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net